ఆంధ్రభూమి వినోదాన్యాసాంతపత్రి

ఆదివారం 1-8-1971

కట్నం తెచ్చిన సమస్య

కుమారి
ఎం. రామసుబ్బమ్మ

చక్రవర్తి ఇంట్లో కాలుమోపి యిల్లంతా నిశ్శబ్దంగా ఉండటం గమనించి కొంచెం ఆశ్చర్యపడ్డాడు లెదరబాగ్ టేబుల్ మీద పడేసి బాత్‌రూమ్‌లోకివెళ్లి కాళ్లూ ముఖం కడుక్కొని టవల్‌తో తుడుచుకుంటూ హాల్లోకి వచ్చాడు. మనోహర అప్పుడే కాఫీతెచ్చి టేబుల్‌మీద ఉంచింది చక్రవర్తి భార్య బాలకంచూచి అనుమానంగా "మనూ! ఏం అలాఉన్నావ్? ఒంట్లో బాగాలేదా?" అన్నాడు మృదువుగా

"బాగానే ఉంది" మనోహర కంఠంలో కొంచెం జీర, కర్కశత్వం ధ్వనించింది

నేను ఇప్పుడే మా ఊరినుంచి వస్తున్నా"

"తెలుసు"

చక్రవర్తి కాఫీ అలా వొదిలి నవ్వు ముఖంతో లేచి ఆమెను కౌగిలించుకోబోయ్యాడు మనోహర అతనికందకుండా వంటయింట్లో దూరి "భడేల్" మని తలుపు మూసుకుంది. చక్రవర్తి ముఖంమీద ఎవరో బలంగా కొట్టినట్టయింది "ఏమిటిది? మనూ ఇలా మారిపోయింది!" అనుకున్నాడు లోలోపల తాను పాణప్రదంగా ప్రేమించిన మనోహర అలా మారిపోవటకు కారణం ఏమిటో తెలుసుకునే వరకు అతనికి మనస్సు ఎలా నిలుస్తుంది?

"మనూ! ఓనమూ! ఏమిటి యిలా అయ్యావు? నేనేమైనా తప్పు చేశానా? ఒక్కవారం దినాలు నిన్ను చూడకుండా గడిపినందుకు నాకు శిక్ష వెయ్యదల్చుకున్నావా? అసలేం జరిగింది మనూ!" తలుపుముందు నిలబడి ప్రాధేయపడుతున్నాడు చక్రవర్తి

"చక్రవర్తీ!" అంది లోపలనుంచి మనోహర కంఠధ్వని తలుపును ఎలా వెట్టదమా? అని ఆలోచిస్తున్న చక్రవర్తి ఆ పిలుపు విని చకితుడయ్యాడు. మనోహర పెళ్లయిన ఆర్నెల్లనుంచీ ఎన్నడూ అతన్ని పేరుతో పిలిచియెరుగదు

"నా మనస్సేమీ బాగాలేదు దయచేసి నన్ను ఆలోచించుకోనివ్వు – తల్లవారిన తర్వాత అన్ని విషయాలూ మాట్లాడగలను. అంతవరకూ నాతోలికి రావద్దు ప్లీజ్!"

చక్రవర్తి ఓ పదిక్షణాలు సద్దుడయ్యాడు ఒక్క నిట్టూర్పు విడిచి ఇవతలికి వచ్చాడు. టేబుల్‌మీది కాఫీ చప్పల్లారిపోయింది. అతనిలోని ఉద్రేకం అణగారిపోయింది!

తెల్లారి ఏడు గంటలకు చక్రవర్తికి మెలకువ వచ్చింది. దుప్పటి మునుగుతీసి మనూ! అంటూ కాఫీకోసం అలవాటుగా కేకేసి అంతలోనే నాలుక కరుచుకున్నాడు లేచి నీరసంగా అడుగులు వేసుకుంటూ వంటయింటి వైపుగా వెళ్లాడు. మనోహర గ్యాస్‌స్టౌవ్ మీద చపాతీలు కాలుస్తూ ఉండటం గమనించి, బాత్‌రూమ్ వైపుగా వెళ్లాడు ఐదు నిమిషాల్లో అన్ని పనూ పూర్తి చేసుకుని హాల్లోకి వచ్చాడు టేబుల్ మీద చపాతీలు ప్లేటు నిండా ఉన్నాయి. చక్రవర్తి రాత్రి భోజనం చెయ్యలేదు. ఆకలిమంట తీవంగా ఉంది. మరేమి మాట్లాడకుండా నాలుగైదు చపాతీలు మింగి ఫ్లాస్కులో ఉన్న కాఫీ ఓ రెండు గ్లాసులు తాగాడు కడుపులో మంట తీంగ వడగానే అతనికి కాస్త శక్తి ఉత్సాహం పుట్టుకొచ్చింది మనోహర సంగతేదో తెలుసుకొని – మెకోసం చల్లార్చేందుకు ఏమైనా చెయ్యాలనుకున్నాడు లేచి వంటయింటి వైపు చూచాడు మనోహర తనకు ఎదురుగా వచ్చింది ఆమె ముఖం టిక్కపోయి ఉంది రెండు మూడు రోజులుగా తల దువ్వుకున్నట్టులేదు ఏదో అబ్బు చేసి లంకణాలు చేసిన రోగిలా ఉంది చక్రవర్తిలో జాలీ ప్రేమా ఒక్కసారి చేశాడో నూటిగాచెప్పు నన్ను చిత్రవధ చెయ్యకు"

మనోహర భర్త పట్టుకున్న చేతుల్ని లాగుకుని ఎదురుగా ఉన్న కుర్చీలోకూర్చున్నది పైకి కిందికి లేచే రొమ్ములు హృదయభారాన్ని ఉచ్ఛ్వాస నిశ్వాసాల ఉధృతినూ వెలడిస్తూఉండగా దృఢ స్వరముతో ఇలా అంది "నీకు బాగా గుర్తుండాలి. పెళ్లిచూపులకు వచ్చావు మనం విద్యావివేకాలు కలబాళ్ళమని ఏకాంతంగా మాటాడుకునేందుకు పెద్దల మనకు అనుమతి యిచ్చారు. అప్పుడు నేనన్నమాటలు ఏ రూపంగానైనాసరే కట్నం తీసుకుంటే వివాహం చేసుకోను – అని నువ్వన్నావు గంభీరంగా ముఖంపెట్టి "నువ్వు నాకు నచ్చావు నాకేదేనాలు మనుషుల విలువ డబ్బుతో లెక్కించలేం తప్పు అదీగాక యిద్దరం డిగ్రీలు పుచ్చుకున్నాం. ఉద్యోగాలు చేస్తున్నాం ఒకరిపట్ల ఒకరు తక్కువా అన్న ప్రశ్నకి లేదు" అన్నావా?

"అన్నాను"

"తర్వాత మన పెళ్లి జరిగిపోయింది. నిజంగా కట్నంలేకుండా పెళ్లి చేసుకున్నానని మురిసిపోయ్యాను నీ అంతరంగంలో కపటం ఉందని నేను వూహించలేక పోయ్యాను."

చక్రవర్తి తల గోక్కున్నాడు "నీకి విషయం ఎవరు చెప్పారు?"

"భారతి!"

"అది యెవరు?"

"చక్రవర్తీ! మాటలు తిన్నగారానీ– భారతి నాక్లాసుమేటు. బియ్యేలో యూనివర్శిటీలోనే 'ఫస్ట్' వచ్చింది

"అందుకేనా యిలా లేనిపోనివి చెప్పి పర్చని కావరాల్లో విచ్చు పెట్టాలని!" తీవ్రంగా ప్రశ్నించాడు చక్రవర్తి

"ఆ విషయం నాకు ఎవరు చెప్పారు? అన్నది ప్రశ్న కాదు

మా నాన్న పదివేలు కట్నం కింద వసూలు చేశారా? లేదా? నాక్కావలసింది బుకాయించటంకాదు నిజంనిజం".

"తెలుసున్నమాట నిజమేకాని మావాళ్లు బలవంతం చెయ్యలేదు"

అదే నాక్కావలసింది మిస్టర్ చక్రవర్తీ! నేను మీయింటికివచ్చి మీతో సమానంగా సంపాదిస్తానని తలిచయ్యా? తెలుసు అయితే నాదివేలు ఎందుకు తీసుకున్నట్టు? నేను ఏవిధంగానూ నీకంటే తక్కువ కాదే. మా అమ్మా నాన్న పనులు చేసి నిన్నెలుండి నన్ను చదివించారు, వారి కున్నదల్లా రెండే రెండెకరాలు పొలం. ఆ రెండకరాలూ అమ్మి పదివేలు మీదోసిట్లో పోశారు పెళ్లి ఖర్చుల కింద యిల్లుకూడా తాకట్టులోకి పోయింది ఏ ఆధారములేని నా ముసలి తల్లిదండ్రులు ఎలా జీవించాలి? మనోహర కన్నీళ్లు ఆపుకోలేకపోయింది. ఏడుస్తూనేఉన్నది "కట్నం తీసుకున్న విషయం పెళ్లికి ముందుగానాని నేను కావరానికివచ్చిన ఈ ఆర్నెల్ల కాలంలోగానీ నాతో ఎందుకు చెప్పలేదు? పైగా కట్నం అక్కరలేదని నామందు భోజులుకొట్టావు! ఔనా?"

"మీ నాన్న చెప్పవద్దన్నాడు చెపితే నువ్వు అనవసరంగా బాధపడిపోతావని నిన్ను నొప్పించటం యిష్టంలేక నేను చెప్పలేదు"

మనోహర వెటకారంగా నవ్వింది– "అబ్బ! ఏమి భూతదయావరుడు! నేను బాధ పడతానని చెప్పలేదా? నన్ను వెలికి దాస్తి చేసి ఆడించాలనుకున్నారా

(మిగతా రేవ పేజీలో)

ముక్కుతిమ్మనార్యుని ముద్దు పలుకు

ఇరివెంటి. వేంకటరమణ

ఉపమా కాళిదాసస్య
భారవేరర్థ గౌరవమ్,
దండినః పదలాలిత్యమ్
మాఘేనని తయోగుణాః

జ్ఞయ్యది గైర్వాణ కవీంద కవన సంబంధికమైనది ఈ యాభాణకి పదియాలు ఎణమనుట విదితము ఏతద్విరుద్ధముగా సంధ్యభాషయందొక వంశసాపద్యము న్నది అది వటంద కవులవాణి వైచిత్ర్యముల నుద్ఘాటించునది

అల్లసానివారి యలికి ఉగిబిగి
ముక్కుతిమ్మనార్యు ముద్దుపలుకు
పాండురంగ నుకవి పద్యంబు
హరుపు
కాకమానిరాయ నీకతగునా?"

(పాంచాలి పరిణయము
1-1h

శ్రీరంగని "సాధుసీధు సముదంచద్దంత బాగ్గిళిరిని పండిన హృద్య పద్యమిది. కాకమాని రామకవి పోతదగుం మూరి" కవి సిద్ధగిర్వర కవితా రచనా శీలమున్నదట ఉన్నదో లేదో గాని యీ పద్యపాదములు మాతమ యాధార్యములు. అలసాని వాని యలికి బిగిబిగియట అలికలో "జడయలికి– త్రాళ్ళ యలిక"యను మాటలు తలపునకు వచ్చును చతురు మతికిగాను. జడయలిక యైనను, త్రాడు అల్లికయగాని, పంచిగా నాడు రక్కగా నల్లిన జడ బిగి బిగుల నమ్మేళనమున నేరి తల యూపంపటు? మొదటిది యలికకు సంబంధించినది రెండవది పలుకుకు సంబంధించినది మూడవది పద్యము హరువునకు సంబంధించినది రెండవదియ ప్రస్తుతము విమర్శనీయము.

ముక్కు తిమ్మన పలుకు ముద్దుపలుకు "ముద్దు" అనగా మనోజ్ఞమైన"దను యర్థము గ్రహింపవలెను "ముక్కు తిమ్మన కీపేరనడిమిని వచ్చినదా ముక్కు పీఠిద పద్యము నుపటచే 'నందితిమ్మన' ముక్కు తిమ్మనగా మారినాడు.

ముక్కు తిమ్మన పద్యముల నితర కవుల పద్యములంగలబోసి యేదీ తిమ్మన పద్యముమాపు పన చూపుట సులభమైనది

అటులటలన్న నతని భావము, భావ శివగనుండుట అంత మృదువైనది. అంత శిరమైనది, మన్నణమైనది లేకుండటయ తతము తిమ్మనగారి కవన రసాయనము పండితులకెగాక పామరులకు సైతము నాస్వాద్యనీయము తమ్మకవి కవితా మాధుర్యమును గ్రోలిన తిమ్మ భటిటు లన్నాడు.

కం॥ మా కొలఁది జాన పదులకు
నీకవనపు జీవి యబ్బునే కూవనట
ద్వేరకములకు గగన మనీ
శికరముల దెమ్మనంది సంగయ
తమ్మా!

గగనమనీ శికరములు విక్రమ చల్ల నైనవి. తియనైనవి. ఆశికరములు పరిణవ గాతములకు శ్రీ చందన శ్రీకరు ఈతని ప్రతి పద్య శృంగార ఖండమును, వజ్రానిక పోలికమునమేళ్లగా దల యూపజేయును. దిఙ్మాత్రముగా నీ కవి ముద్దు పలుకులందున్న "ముద్దుందనము" భావౌన్నత్యము నరయదగు.

తిమ్మన తిర్చిదిదుకొన్న మురిపాల పాత "సత్యభామ వధూటి పాత" అష్ట మహిషు లందరిదలో కపట నటిమానవతి నందనందనుని వర్ణించు నందన మనుగ బూచిన చిన్నారి పొన్నారి నారిజాతం శృంగార రసాధి దేవత ఈమె మాటలో నటనలో, చూచిన చూపులో ఎదిగిన యేపులో నంతయు ముద్దు తనమే ప్రతిభాసించినది తన శృంగార వనములో గిరి పొంత చక్కగాదిద్ది తీర్చిన, పూదేనియ యేటి కాలువ దరిసిగల చెంగల్వపొట్లు నింపిన చంద్ర కాంతోపల శిలావేదిపై పొకనాడున్నదట అప్పటిది సరసోక్తి ఆ గోష్ఠి యన్య సంబంధకములాయె. కొరి గుజగుజ వర్ణనావిలము ఇది చల్లని నమయమున, నొకి చలిత తీ 'కలహాశనుని' మాటల పడగడ్డులు మాటగట్టుకొని వచ్చినది ప్రశాంత రాసారమున సలల కలకలములు చెలరేగినవి తన స్థితిలోని "సత్య" సాహితి పీఠిలో చెరగనిదైనది ముదుందనం మెంకలాగా యుంగిరి పోయినది

"పతిగూర్చుదా నాయనతి వారు లేరని యసూంక్తి నెప్పుడు విఱుగిగ చుస్ నంతున వచ్చు నాయగరువంచిక చెల్లద"టంచు బల్కిన నారదుని మాటలు చెప్పిన, పని యామె "పేటువదిన యిరగాంగన" యైనది చేయబోయు బిగ్గన దరిళన్న బిపఱహుతాశన కీలవలె మండి పడగనది. కనుల కెంపు హెచ్చినది అది చెక్కుల కుంకుమ పతళంగముల చల్ల చెదరగా గురిసినది అపుడు సత్యభామ యందముగ నున్నదో! కోపము పెలుబిరి నది హోరె తప్పుభావ సవంబిరి యుతాన యేర్పడినది పట్టుకొనివచ్చు యిద్దేగమున నామె యస్త్రమాటయిది "ఊ మతకరి వేలుపుంచపని మమ్ము దలంపగ నేలయప్పటికి". తర్వాత కలహ భోజనంలోన యతని చిత్తరుల నాడిపోనుకొనుట సహజము యనుకొన్నది హృదయ కటాహమున నుండిన భావముల నెగలు–పొగలు క్రమక్రమముగ బహిర్ప్రదేశమున నిండజొచ్చినవి. ఆ తపని యొకవేళ యట్లాడెనుగో! పలజని వల్లభుడు వారింపరాదా? యని కృష్ణుని తెగనాడినది. అసలు కటహకారకుడు మాయపైనాడు సత్య దర్శిణి కృష్ణులపై తన యక్కసంతయు వెళ్ళగక్కినది

నయనిష్ఠురములు చిన్నర విడుగుల చివరికి తన యదృష్టమును తానేదూషించుకొన్నది

కలకాల మొక్కగతిఁబూ
నలలోదారంబుమాక్కసతిపదిలోనన్
మెలగెడు పరుషులు గలుగుట
తొలఁజన్మ నామ మలవ"మనిలాభాపోయి

ఇది సత్యమదిలో పూగులోదారమట్టుండు పతి లభించుట సతి భాగ్యమట ఇంతకు రుక్మిణిపై పే యతడు మెచ్చుచూపుటున్నాడని, తనపై నెంబ్రేమ కలిగి రచుచున్నను 'సత్యా పథియుఁడని కిరుదాంకుఁడెనను అది పట్ట నటనయే యైపోయినదని పలవించు "మూర్ఖహృదయ" సత్య చివరకు "పతిప్రాణ సద్యశలం దువు పతిదైవం దెడుగడయు. బతనటు అటు. నవ్వలియె కడుచేరదప్పిను, గతి కలకాంతలకు" వేరులేదని తనవంటి "కలసతి" కన్యాయము జరిగినదని యేడ్చినది. "నన్నమిత్ర పుష్పకొన్నను నొంద్వవచ్చునట కాని 'మగడంతులకు జనవిచ్చి పుచ్చుకొన్న, రోదుట కష్ట సాధ్యమన్నది

శ్రీ సహజధర్మములను ముద్దుముద్దుగా సత్యయందు తమ్మన పొందుపఱచెను. ఇంతటినారి కావ్యవీధిని గనరాదు. ఇవ్విధముగ పలవించి, పలవించి, విలువించి, యింకనిల్వలేక "పెటువర్ల యరాగాంగన" బుసలు కొట్టికొటి యనని కోటరమునకు వెళ్ళినట్లు "కోపగదనమునకు వెళ్ళినది. కోపగ్రహమందలి సత్య పరిస్థితి పూర్వముకంటె 'ముద్దుగ' నున్నది.

"మనకపు పామకాటుగతిపుత్పరమవ్ వినముగలింపగా జలదాంత చంద్రదలేఖా సద్యశకంగి" గాఢ విషాదవీడన తమో శకలతయైనది. అట వెడవెడ గన్ను మాయునట గనువిప్పును. గనును, తల యాచును, పొన్నుపై జడిపోవును, తిరిగి యుసురుసురని లేచును, తడబాటు. తత్తరములు గొనఁగా 'మదహ సిహ సగతవద్మివి' వలె యాగినలాడి వాడిపోయినది కృష్ణుడు వచ్చినాడు కాంతల మనములనెట్టు గరగించవలెనో యెరిగిన యతడు. వేడుకొని వేడుకొని చివరకు మోకరిల్లినాడు ఇఁక నంతదాక జిగిసికొన్నను, కఠినత్వము ప్రదర్శించినను సహజముగ వెన్నవంటిది గాన ఉండబట్టలేక 'తల కంతపమ్ము' పలే దేప్పినది కృష్ణుని కొంగిటఁజేరినది కోప మెగిరిపోయినది. ఈ విధముగ సత్యభామ పాత్రను నవ

మిగతా రేవ పేజీలో

కావ్య పరిశీలన

"అమృతం కురిసిన రాత్రి"

తాళ్ళపల్లి మురళీధర్

"స్వవజాత్మృత రనదుని
కవితాసతి నొసట నిత్య
రనగంగాధర తిలకం
సమకాలిక సమస్యలకు
స్వచ్ఛ స్ఫాటిక ఫలకం"

అని శ్రీ దేవరకొండ బాలగంగాధర తిలక్ ఆధునిక తెలుగు సాహిత్యాకాశంలో ఉజ్జ్వల నక్షత్రం లాంటివాడు. ఆయన వ్రాసిన 'అమృతం కురిసిన రాత్రి' చక్కని మధుర కావ్యం కవితా ప్రక్రియ ఏదైనా మనస్సుకు ఆహ్లాదాన్ని కల్గించి, ఆలోచన పరిధిని పెంచాలి. అసలైన వచన కవితా స్వరూపాన్ని చూపెట్టిన కవి తిలక్ కవిత్వాన్ని గురించి ఆయనే ఇలా అన్నాడు.

"అంత్య ప్రాసలు వేసినంత మాత్రాన ప్రొసెక్ భావం పొయెటీ అవదు కవిత్వం ఒక ఆల్కెమీ
దాని రహస్యం కవికే తెలుసు"

కాళిదాసుకు తెలుసు
పెద్దన్నకు తెలుసు
కృష్ణ శాస్త్రికి తెలుసు
శ్రీశ్రీకి తెలుసు–"

మాటలు పేర్చడం కవిత్వం కాదంటాడు మన తిలక్.

"అన్నా!
కవిత్వం అంతరాంతర జ్యోతిస్సీమలి
బహిర్గతం చెయ్యాలి
వి సరించాలి చైతన్య పరిధి
అగ్ని జల్లినా అమృతం కురిసినా
అందం ఆనందం దాని పరమావధి"

అని ఆధునిక అలంకారిక భావలో అందంగా వివరించినాడు. కవితా తత్త్వాన్ని హృదయానికి హత్తుకునేలా చెప్పినాడు.

తిలక్ గొప్పభావుకుడు. తిలక్ కవిత్వం చదివితే ఆనందానుభూతిని పొందుతాము. తిలక్‌లో భావకవితాచ్ఛాయలు ఎక్కువగా కన్పిస్తవి. అలాగని వర్తమానానికి వాస్తవానికి. నిజజీవితానికి దూరంగా వెళ్ళాడని అనడానికి అసలే అస్కారం లేదు. వర్తమాన సమస్యలను ఉన్నదున్నట్టు కవిత్వంలో ప్రతిబింబింపజేసిన వారిలో తిలక్‌ను మొదట పేర్కొనవచ్చు. తిలక్ కవిత్వమంతా ఆత్మాశ్రితం లేక కవిత్వాన్ని గురించి తనకుతానే ఇలా చెప్పుకున్నాడు.

"నా అక్షరాలు కిన్నీటి జడులలో తడిసే
దయాపారావతాలు
నా అక్షరాలు ప్రజాశకుల వక్షంచే
విజయ ఐరావతాలు
నా అక్షరాలు వెన్నెలలో ఆడుకునే
అందమైన ఆడపిల్లలు"

సామాన్యుని హృదయాన్ని సైతం ఆగట్టుకునే లక్షణం "అమృతం కురిసిన రాత్రి"లో వుంది.

"అమృతం కురిసిన రాత్రి
అందరూ నిద్రపోతున్నారు
నేను మాత్రం
తలుపుతెరచి యిల్లు విడిచి
ఎక్కడకో దూరంగా
కొండదాటి కోనదాటి
వెన్నెలమైదానంలోకి. నిశ్శబ్దంగా
చూస్తున్నాను"

అంటూ మనల్నికూడా తనవెంట తీసికెళ్లాడు

"జలజలమని కురిసిందిరాన
జాల్వారింది అమృతంవు నోన
దోసిళ్ళలో తాగి తిరిగి వచ్చాను"

అని తాను పొందిన ఏదో మధురానుభూతిని మన ముందుంచుతాడు మన స్వంతా అనుభూతితో నిండిపోతుంది. "కవిత్వమంటే ఇది!" అనిపిస్తుంది తిలక్ కవిత్వంలో ఎక్కడో ఒక చోట తప్పిన శబ్దాడంబరాలు చాలా తక్కువ వినవచ్చును ఒక కష్టజీవి మూలుగు ఒక పేదవాని మూలుగు" అంటూ సామాన్యునిస్థితిని సమాజంలోనిదైన్యాన్ని, కళ్లకుకట్టినట్లు చిత్రించినాడు త్రిపురాశ్రీ తన బాధనంతా పదిమందికి పంచితే, శ్రీశ్రీలాగ తిలక్. సంఘంలోని సామాన్యుని దైన్య దయనీయస్థితిని, జాలిని తనబాధగా చేసికొని గానం చేసినాడు కోటిగొంతుల్ని తన గొంతుతో మేళవించి సమసమాజ నిర్మాణ అవసరాన్ని వక్కాణించినాడు

'అన్నా
దూరతీరాన తెల్లని ఓడతెరచాప
కదలినవుడు
భావహృదయాన నిశ్వసనానిలం
వీచినవుడు
ఒక్క దుఃఖితుడు నవ్వినవుడు
ఒక్క పతితుడు కన్నీరు విడిచినవుడు
అక్కడనా అడుగుజాడ గురించ
గలవు అక్కడనా నందేశాన్ని
అక్కడనా సంగీతాన్ని
ఆహ్వానించగలవు—"

అని "బాపులేని పాట"పాడుతూ విశ్వ సంగీతాన్ని విన్పించాడు తిలక్. విశ్వకవి ఇంద్రధనుస్సులోని విశ్వజనీనత ఈపంక్తులో ఆలింగనం చేసుకుంది.

తిలక్‌ది పూర్తిగా స్వంతబాణి-ఆయన చెప్పేతీరులో ప్రత్యేకతవుంది. ఆ చెప్పే తీరులోనే ఎదుటివాళ్ళను ఆకర్షించే గుణముంది ఆ చదివిన నిగూఢ భావాలు తొణికిసలాడే ఈయ కవిత్వానికి మచ్చుతునకలుగా ఈ పంక్తుల్ని పేర్కొనవచ్చు.

"కాళరాత్రివేళ కంకాళాలు దప్పిన
రహస్యం తెలియాలి
దారిపక్క నిల్చిన మోడుచెట్ల బోధను
అనువదించాలి
పచ్చికలో దాక్కున్న పాముల్ని బుట్ట
లోకి పెట్టాలి
రేపటి ఉదయానికి మావేళ వెలుగుల్ని
సమకూర్చుకోవాలి"

వచనపు తున్కలుగా విరిచి వ్రాసినా ఈ కావ్యంలో అక్కడక్కడా ఒక లయ కనబడుతుంది. కొన్నికొన్నిచోట్ల ఆయనకు తెలియకుండానే మాత్రాఛందస్సులో చోటుచేసుకొంది. 'సంధ్య' అను కవితలో ఒకచోట చూడండి.....

"సంజె పెదవుల ఎరుపుకడలిఅంచుల
విరిగి
సంజెపరికిణిచెరగు ఎడదతోటఅమెరసి
పీడి కొంగల నిదుర ఎరగా పాకింది
బాతురెక్కలసీడ బరువుగాసోలింది–"

కవి ఎంతగా ఊహాజగత్తులో విహరించినా ఈ సమాజంలోనే నివసించక తప్పదు

'నరుగుడుచెట్ల నీడలో
నరదాగా తిరుగుదాం
ఒక్కసారి యిల్లువిడిచి

(మిగతా రేవ పేజీలో)



లొనకాల్

నీటిలో కలిపి జల్లు పొడి
పైర్లపైవచ్చు వివిధ తెగుళ్ళ నివారణకు
వాడదగు అద్భుతమైన క్రిమినాశని

- ఉర్లగడ్డ, టొమాటోలకు వచ్చు అకుమచ్చ తెగులు!
- ద్రాక్ష, పలక్కుకులకు వచ్చు ఆంత్రక్నోస్, మంచు తెగులు
- కాయగూరలు, మిగతా పైర్లకు వచ్చు ఆకుమచ్చ

లొనకాల్ నివారించును

లొనకాల్ ప్రతి ప్యాకెట్ నిష్ణాతుల విజ్ఞానముల ప్రభావము వాడిన, విశేష సమస్యలుండవు.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

4/692 (7100)

అద్భుతమైన రుచి
ఒక లక్షణమైతే

బలవర్ధకమైన పోషకత్వం మరొక శ్రేష్టమైన లక్షణం

అహా! కరకరలాడిస్తూ తినటం పోషణ పొందటం ఎంత బాగుంటుంది! పార్లే గ్లూకో బిస్కట్లలో పాలు, గోధుమ పంచదారలోని సారం, అత్యధికంగా ప్రోటీన్లు, విటమిన్లూ కూడా ఉన్నాయి.

పార్లే గ్లూకో బిస్కట్లు

ప్రత్యేకించి పిల్లలకు ఎంతో మంచివి

భారతదేశంలో అత్యధికమైన అమ్మకం కలిగిన బిస్కట్లు

everest/7/PP Tel

కట్నం తెచ్చిన సమస్య

(3వ పేజీ తరువాయి)

మీరా?— అది సరేనయ్యా! ముందు నా ప్రశ్నకు సమాధానం చెప్పు "కట్నం ఎందుకు తీసుకున్నారు?"

"అసలే మావాళ్లు పుచ్చుకున్నారు-ఏం తప్పా?

తీసుకోవడం "తప్పు" అని నువ్వే అన్నావు. ఇప్పుడు తప్పుకాదు అంటున్నావు అలా నీకన్యాయం ఏమిటి?"

"ఏమా! అనవసరంగా అర్గ్యుమెంటు పెంచకు. మావాళ్లు నాచదువుకు అప్పు చేశారు. మీ నాన్న యిచ్చిన డబ్బుతో అప్పు తీర్చుకున్నారు అయినా యిందులో నాప్రమేయం లేదు, అదంతా పెద్దవాళ్లుచేసుకున్న ఏర్పాటు"

"ఆహా! ఏమి చినయం! మీ వాళ్లు నీ చదువుకు అప్పుచేసి-నిన్ను కడుపుపెట్టి అప్పు తీర్చుకుని హాయిగా ఉన్నారు అయితే మావాళ్లు నా చదువుకు-కట్నం పేరిట-పెళ్ళి ఖర్చులకు ఉన్నదంతా ఊడ్చిపెట్టి ఇప్పుడు "అలో లక్ష్మణా" అంటూ అడుక్కు తింటున్నారు!" అలా వాళ్లు నామూలంగా దిక్కుమాలిన పక్షులతో నేను యిక్కడ కాపురంకున్న మగధలో సంసారాలు సాగిస్తూ ఉండాలా? చెప్పు చక్రవర్తి!"

"అయితే నన్నిప్పుడేం చెయ్యమంటావు? ఆవేశం తగ్గించుకొని మామూలుగా మాట్లాడుకుంటే ఏదో పరిష్కారం కుదర్చక పోదు"

"అలా అడుగు! ఈ సమస్య తీరాలంటే నువ్వు నేను చెప్పినట్లు చెయ్యాలి"

"మీ అమ్మా నాన్నను ఇక్కడకి పిలిపించకుండా నేనుపోలా-ఈ మాత్రం దానికి అనవసరంగా నువ్వు మనసు పాడుచేసుకుని నన్ను బాధ పెట్టడం ఎందుకు చెప్పు"

అలా కానేకాదు మా అమ్మా నాన్నా ఇంతకాలం అక్షమానంతో బతికారు ఇప్పుడు అల్లుడి దగ్గర తలదాచుకోవటానికి వాళ్లు ఒప్పుకోరు"

"మరి యింకో మార్గం ఏమిటి? నువ్వే చెప్పాలి"

"చేసానంటే చెబుతాను-అలా మాట యివ్వాలి"

"చేసానంటే చెబుతాను-అలా మాట యివ్వాలి"

"సాధ్యమైతే చేసాను"

"అలా కుదరదు"

"అయితే నీయిష్టం" లేవబోయ్యాడు చక్రవర్తి.

"సరే చెబుతున్నాను కాస్త మీరు మా నాన్నగారి దగ్గర తీసుకున్న డబ్బు పదివేలు తెచ్చి యివ్వాలి!"

చక్రవర్తి అక్కడే ఆగిపోయ్యాడు

"పదివేలా? నేను ఎక్కడ తెచ్చి యివ్వగలను! మనవద్ద అందులో ఇరవయ్యో వంతుకూడా లేదని నీకు తెలియదా?"

"అదంతా నాకు తెలియదు పదివేలు తెచ్చి యిస్తేనే మనం భార్యాభర్తలుగా జీవించే అవకాశం ఉంటుంది"

చక్రవర్తి ఒక్కక్షణం నివ్వెరపోయి-"లేకుంటే"

మనోహర మాట్లాడలేదు

చక్రవర్తి అహం దెబ్బతిన్నది క్రుద్ధస్వరంతో అరచాడు-

"అదదానికి ఇంత అహంకారం పనికి రాదు. దేశమంతా వెతకినా నీ లాంటి పొగరెక్కిన ఆడది ఉండదు. పదివేలు కట్నం మీ అబ్బకు వాపసు యివ్వాలా? ఎందుకివ్వాలి? మీ వాళ్లకు నోట్ రాసి యిచ్చామా నోటికొచ్చినట్లు వాగుతున్నావ్ మీనాన్న స్నిగ్ధమాలి యిసే పుచ్చుకోవటం అన్యాయమా! ఎంత చదువుకున్న దాని నైతే మాతం ఇలా తలబిరుసుగా ప్రవర్తించటం మంచిదా?"

"గట్టిగా అరవగానే అన్యాయం న్యాయం కాబోదు చక్రవర్తి! నేను ఆడదాన్నిఅయినమాట నిజమేకాని మోసకారి అయిన భర్త అడుగులకు మడుగులొత్తి అబలనుకాను-మావారికి నీగ్గు లేదంటున్నావా? ఆడదాని మూలాన డబ్బు సంపాదించుకుని-దాన్ని కన్న వాళ్ళి నోట్లో దుమ్ముకొట్టి "మేమూ మగవాళ్లమే" అని కాస్త్ర పిరుదులు తిరగేందుకు సిగ్గు లేదా అని అడుగుతున్నాను...నీవొక..

మనోహర చెంప 'ఛెళ్లు'మన్నది ఆమె తూలి పడబోయి. తమాయించుకునిగిరున తిరిగి పడక గదిలో ప్రవేశించి తలుపు మూసుకున్నది.

మనోహర వెళ్ళిపోయిన తర్వాత చక్రవర్తి తన చెయ్యి చూచుకున్నాడు ఐదు వేళ్ళు వణకుతున్నాయ్ ఇకి అక్కడ నిలవలేక వీధిలోకి వెళ్ళిపోయాడు. రోడ్డు మీద ఓ నిమిషం ఆగి "ఏమిటి పరిణామం!" అనుకున్నాడు పెళ్ళయింది లగుయతూ ఎన్నడేగాని తమ మధ్య పొరపొచ్చేం రాలేదు తన యెదపై ఎదమోపి చెంపకు చెక్కిలి ఆంది స్వర్గలోకాల్లో విహరింప చేసిన ప్రియురాలు-ఇల్లా కర్కశంగా తయారు కావటల ఏమిటో ఆలోచించకొద్దీఅతడు నిలువునా కంపించాడు

* * *

మనోహర దిండులో తల దూర్చి వెక్కి వెక్కి యేడ్చింది భారతి కాకుంటే తన కీ కష్టయం ఇప్పట్లో తెలిసేదికాదు ఇలా తమ యిద్దరిమధ్యా అగాధం ఏర్పడేది కాదు. మనోహర కళ్ళ భారతి మెదిలింది ..... భారతి పెద్ద కర్తర్కుగా ప్రమోటయి మనోహర పని చేసే ఆఫీసులోనే జాయిన్ అయింది. శాంతికి మనోహరకూ చిన్న తనాన్నుంచీ స్నేహబంధం- ఉంది కాలేజీచదువు పూర్తయ్యేవరకూ కలిసే చదువుకున్నారు భారతిలో మార్పేమీ రాలేదు. అవే కొంటె చూపులు; అదే చిరునవ్వు! ఆమె జాయిన్ అయినరోజే మనోహర తన చెయ్యి పట్టుకుని "మీ ఇంటికి వెళ్దాం" అన్నాడు "ఎందుకు?" అన్నది మనోహర "మీ అయన్న చూడాలి" "మా అయన ఏమి పిల్లాడనుకున్నావా?" అంది కొంటెగా మనోహర "అ! నువ్వు బాగా ఎదిగిన మొగుణ్ణే కట్టుకున్నావన్నమాట!" అన్నది చమత్కారంగా భారతి ఇద్దరూ నవ్వుకున్నారు

ఆ మరునాడు ఆదివారం కావటంవల్ల భారతి ఉదయమే మనోహర యింటికి వెళ్ళింది అంతకుముందురోజు సాయంకాలమే చక్రవర్తి ఊరికి వెళ్ళాడు హాలులో కాళ్ళు చాపుకుని భారతి వెనక్కి వాలి పడుకుంది మనోహర తన పెళ్ళి నాటి ఫొటోలు తీసి భారతికి యిస్తూ-"నువ్వు నా మాటకి రాకుండా ఎగొట్టావు అందుకు శిక్షగా నీకు ఈ రోజంతా తిండిపెట్టకుండా ఎగ్గొడతాను" అన్నది 'నాకనువ్వుతిండి పెట్టేదేమిటే, నేనే వంటచేసుకుని తింటాను అద్దం రాపరి దమ్ములంటే" అంటూ భారతి మనోహర ఉడగట్టుకు లాగింది - మనోహర వెనక్కు తూలి భారతిమీద పడిపోయింది! ఇద్దరూ కిలకిలనవ్వారు

"సరేగాని నవ్వేస్తూడే పెళ్ళిచేసుకుంటావు!"

"అద్భుతం అందరికీ అందు బాటు గాదోయ్!"

మనోహర చటుక్కున లేచి కూర్చుంటూ— "భారూ నీకు దురంధరుడు ఊర్మిళ పనికిరారు ..."అన్నది

భారతి మనోహర చెవిపట్టుకొని— "ఎందులో" అన్నది పళ్లుబిగబట్టి

"అందంలో"

"అవవే నీవొగడ నన్ను గోడల మీదికెక్కించేలా ఉన్నావే"

"నేనేరగవాణ్ణిఅయితేంటేనాఇప్పుడునీ భారతి వెక్కిళ్ళు పెడుతుంది మనోహర తన పెళ్ళి నాటి ఫొటోలు తీసి భారతికి యిస్తూ-"నువ్వు నా మాటకి రాకుండా ఎగొట్టావు అందుకు శిక్షగా నీకు ఈ రోజంతా తిండిపెట్టకుండా ఎగ్గొడతాను" అన్నది 'నాకనువ్వుతిండి పెట్టేదేమిటే, నేనే వంటచేసుకుని తింటాను అద్దం రాపరి దమ్ములంటే" అంటూ భారతి మనోహర ఉడగట్టుకు లాగింది - మనోహర వెనక్కు తూలి భారతిమీద పడిపోయింది! ఇద్దరూ కిలకిలనవ్వారు

"సరేగాని నవ్వేస్తూడే పెళ్ళిచేసుకుంటావు!"

"అద్భుతం అందరికీ అందు బాటు గాదోయ్!"

మనోహర చటుక్కున లేచి కూర్చుంటూ— "భారూ నీకు దురంధరుడు ఊర్మిళ పనికిరారు ..."అన్నది

భారతి మనోహర చెవిపట్టుకొని— "ఎందులో" అన్నది పళ్లుబిగబట్టి

"అందంలో"

"అవవే నీవొగడ నన్ను గోడల మీదికెక్కించేలా ఉన్నావే"

"నేనేరగవాణ్ణిఅయితేంటేనాఇప్పుడునీ

భారతి పక్కున నవ్వి— "ఏడ్చావ్ గాని ఒకమాటవిను. నిజంగా అరంభా ఊర్వశీ, దిగివచ్చి "మమ్మల్ని పెళ్ళిచేసుకోండి"అని అడిగితే మన పగ రసికులు ఏమంటారో తెలుసా! 'ఆ కుబేరుని బజానాలో బోలెడంత డబ్బు ఉందిట గా! అందులో ఓసగం పట్టుకురాతల్లీ! నిన్ను నెత్తిమీద పెట్టుకు పూజచేస్తాం" అంటారు

మనోహరం కాఫీకప్పు భారతి నోటికి అందినూ "నేను పరిహాసంగా అనటం లేదు భారూ! నువ్వు ఒప్పుకోవాలేగాని ఏ పగాడైనా నీ అందానికి దాసుడైనిన్ను నెత్తిమీద పెట్టుకొని పూజ చేయడూ! అన్నది గంభీరంగా—

భారతి ఉప్పెనగా నవ్వుతూ "శవుడు గంగను నెత్తిమీద ఎక్కించుకున్నట్లు... పిచ్చిమనూ! ఉకాలంలో మగవాడికన్నా పనిచేసింది అందరదందాలుకాదు ఆకర్షణ కాదు డబ్బు! అది పుష్కలంగా దొరికే అవకాశంఉంటే పిల్ల కంటిదైనా దానినడకలో అదో నాజూకు కనిపిస్తుంది - గుడి కన్ను మెలుకూర్చే మెల్లకన్నవుతుంది నలుపు నారాయణుడు మెచ్చేదవుతుంటే అవునా అంది

నో నో- నీ అభిప్రాయం కొంత మాత్రమే నిజం కట్నాలు తీసుకోకుండా ఎంతమందికి పెళ్ళి కావటంలేదు "

కాళ్లాగ్గాను కింద పెడుతూ భారతి-"ఏదీ! 'ఫర్ ఎగ్జాంపుల్' ఒక్కరిని చూపించవే" అన్నది-

"ఎవరినో ఎందుకు! నా పెళ్ళేతీసుకో-దమ్మిడీ వరకట్నం లేకుండా నేను మంచి భర్తను సంపాదించుకున్నానా లేదా?"

భారతి ఆశ్చర్యంగా చూచిందామెవైపు -"అయితే నీ పెళ్ళికి కట్నం ఏమీ మీ వాళ్లు యివ్వలేదంటావు!" అన్నది

నీ కెందుకొచ్చిందా అనుమానం! చక్రవర్తి కాస్త ఆదర్శభావాలు కలవాడులే"

"చెప్పవిల్లా! పదివేలు వరకట్నం పుచ్చుకున్న నీమగడు ఆదర్శ భావాలు కలవాడా! సంగతి చెబుతే నాతో చెప్పకు"

"పదివేలు కట్నమా!" అంతకు పదింతలు ఆశ్చర్యంగా ప్రశ్నించింది మనోహర

"అయితే నీకు తెలియదన్నమాట!"

"నమ్మలేకుండా ఉన్నాను దయచేసి వివరాలు చెప్పు భారతి!"

"అయితే నిన్ను ఇప్పటిదాకా మభ్య పెట్టడం జరిగిందని అర్థం అయింది విను ఆఫీసులో ఇన్స్పెక్షన్ మూలంగా నేను నీపెళ్ళికి రాలేకపోయ్యాను గదా! మానాన్నగారు వచ్చారు. వారికిదంతా తెలుసు. నాతో అన్నాడు నేను ఆశ్చర్యపోయ్యాను నీ పట్టుదల నాకుతెలుసుగా-కాని ఏదోవిధంగా జరిగిపోయింది లెమ్మనుకున్నాను. ఇటీవల తెలిసిందేమంటే మీ నాన్న ఉన్న రెండు ఎకరాలు కొండ అమ్మి కట్నం ఇచ్చాడనీ, పెళ్ళి ఖర్చులక్రింద యిళ్ళు తాకట్టు పడిపోయిందనీ-ఇప్పుడు వారు దినదిన గండంగా కాలం గడుపుతున్నారనీ-మానాన్నగారు మీ నాన్నగారికి ఓ వంద యిచ్చివచ్చారట దీన్నిబట్టి వాళ్లు చాలా కష్టాల్లోఉన్నారని అనుకున్నాను"

మనోహర ఈ మాటలన్నీ విని కొయ్య బారిపోయింది

"జరిగిందేదో జరిగిపోయింది. నీ జీవితం హాయిగా ఉండన్న అంశమే ఆ మనలి దంపతులకు తృప్తి కలిగినుంది-అదేమిటి! అలా అయ్యావు! ఇంతమ్మాలా నిశ్చేనేను వచ్చింది నిన్నేడ్పించటానికి కాదు కాస్సేపు సరదాగా మాట్లాడుకుందామని"

మనోహర తన హృదయాన్ని దిటవు పర్చుకోగలిగింది కనీరు కిందకి కిందనే దాచింది

తర్వాత స్నేహితురాండ్రిద్దరూ సరోన్మేషము గాదిద్ది తిర్చుకొంటూ ఆమె యా యత్యద్భుతమగు "యాంగిక-వాచి" కాభిన నములందు ముద్దుల మాటలెన్నియో మాటలు గట్టుకొన్నవి ఈ కావ్యమున బహుముఖ వైదగ్ధ్యమున నవ్యతిలా విలసితములైన పాత్రలు రెండు ఒకటి సత్య, రెండవది నారదపాత్ర. మళ్ళతిమ్మన ముద్దు పలుకు కట్టు పాత్ర గతములుగా సంధానజాత్యద్భుతములుగా పరామర్శింపబడినవి

తిమ్మనార్యుని ముద్దు పలుకులకింత ప్రశస్తి దెచ్చిన గజములు రెండుగలవు అవి మృదుత్వము-లాలిత్యము అతని వరనలు ముద్దొయినవి ఆ ముద్దు మురిపములు సమయములను పదబంధములను సిన్యంపబడినవి. ఒక ప్రకృత వర్ణన మదయుదము

అలికుల రాసముల్ కిసల యాకుల
కోల కాకు కాకలీ
కిలకిల నాదముల్ లగ తిమ్మని తమి
కోలంకు తమ్మెరల్
వాలయగ దొంటి చందమును బుదికి
నెమియు నింపుగామి కిం
గలగుచు సత్యభామ చెలిగనొనియిం
చుక సంశయించుచున్

ఇంపలి 'అలికుల'- కిసల యాకుల కోల కాకు కాకలీ కిలకిల నాదములు తిమ్మనకు కొకవింత కాంతి దెచ్చినవి తిమ్మనార్యుని యాయువర్యో దాహృత కవన ధర్మము లిందున్నవి కందలి పదములు పేశలములు శబ్ద

అమృతం కురిసిన రాత్రి

(శివ పేజీతరువాయి)

ఉత్సాహంగా రావేలే!"

అన్న తిలక్

"నమ్మా! నిన్నూ బలహీనులనీ ఎస్కేపిస్టు! నీ నిందిస్తు ది ఊపిరాడక గిజగిజలాడే యీలోకం"

అని బియ్యవలసిన అవసరం కాని లోకాన్ని నిందించవలసిన అవసరంగాని లేదు "ఎవరెస్టు కన్నా ఎత్తైన నా ఊహా శిఖరాన్ని వీళ్ళెక్కలేరు"నడం కూడా సబబనిపించదు

రచయిత చనిపోయిన తర్వాతనే గొప్పవాడు కావడం దురదృష్టం ఆయన మనలో వున్నప్పుడు చూపని గుర్తింపు ఆ తర్వాత ఏలాభం! నిష్ప్రయోజనం. ఇప్పుడు తిలక్ మనలోలేడు. అతనొక మహాకవియైనట్లుగా ఆయనకు తెలియదు ఈ సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడమీ గత సంవత్సరం రాష్ట్ర సాహిత్య అకాడమీ "అమృతం కురిసిన రాత్రి"కి అవార్డులు నకటించాయి. కాని ఆయన హృదయాలు ఈ బహుమతుల నందుకోలేదు దిగంతాలలో కలిసి, మనగుండెల్లో కరగుతున్న తిలక్‌ను ఎన్ని సన్మానాలు చేసినా తక్కువే! ఆయన మన మధ్య జీవించి వుంటే ఇంకా ఎన్ని రసవత్తర కావ్యాలను సృష్టించే వాడో తిలక్ కవితా స్రవంతిలో ఒక బోనెడు త్రాగితేచాలు. అమృతం త్రాగినంత ఆనందం కల్గుతుంది రసాస్వాదనా పొందుతాం-"అమృతం కురిసిన రాత్రి"లో అందరూ అమృతాన్ని త్రాగండి! ఆనందాన్ని పొందండి"

"మమ్మల్ని కనికరించమని" అందరి వెవునా భగవంతుణ్ణి ప్రార్థిస్తూ తిక్ అన్న వాక్యాలను ఉదహరిస్తూ ముగిస్తాను.

"మమ్మల్ని కనికరించు
చావుపుట్టుకల మధ్య సందేహంలాంటి
జీవితంలో నలుపైవులా అంధకారం
మంచి గంధం లాగ పరిమళించ
మానవత్వం
మాకన్న ఒకే ఒక అలంకారం—"

అనేక విషయాల్ని గూర్చి ఆరవర లేకుండా ముచ్చటించుకున్నారు

* * *

మనోహర ఈ లోకంలోకి వచ్చి చూసేవరకు తలదిండు పూర్తిగా తడచి పోయింది.....

సాయంకాలం నాలుగ్గంట లప్పుడు మనోహర సూట్ కేస్‌తో సహా బయలు దేరింది. చక్రవర్తి ఎక్కడెక్కడో తిరిగి అప్పుడే వచ్చి హాలులో కూలబడుతున్నాడు అతని మాటు లేగి ఉంది ఎందుకు తిరిగి ముఖం నల్లగా మాడిపోయింది కళ్ళు లోతుగా పీకుకు పోయాయి

మనోహర దరమఖం చూడకుండానే అంది- "నేను మాటరు గతుతున్నా"

"అలాగే" మూర్ఛితస్వరంతో మూల్గాడు చక్రవర్తి.

ఆమె రెండడుగులు వెయ్యగానే మళ్ళీ-"ఒక్కమాట! నువ్వు తిరిగి రావాలనుకుంటే ఎప్పుడైనా సరే. నావద్దకు రావచ్చును" అన్నాడు.

"నీ మంచితనానికి కృతజ్ఞురాలిని చక్రవర్తి! నేను తిరిగి రావాలనుకోవటంలేదు. అలారావటం నీకూ వంద్యదికాదు. నువ్వు మళ్ళీ పెళ్ళిచేసుకుంటే మరో పదివేలు వస్తుంది!"

చక్రవర్తి కోపంతో విడికళ్ళు బిగించాడు-"మనోహరా! ..." అని గద్దించి బల్లగుద్దాడు-"నువ్వు వన్న పదలిపోలేవు. పొయినా నిన్ను పోనియ్యను. కోర్టుద్వారా నైనా వశపర్చుకుంటాను."

కోర్టుద్వారా అయితే నువ్వు నాదానివి మాతమే వశం చేసుకోగలవ్"

చక్రవర్తి 'తల వగులగొట్టుకుందామా' అన్నంత ఆవేశంతో ఊగిపోతున్నాడు. మరుక్షణంలోనే మనోహర ఇల్లుదాటి పోయింది! చక్రవర్తి నిస్సహాయంగా కుర్చీలో వాలిపోయాడు!

(ఇంకా ఉంది)

ముక్కు తిమ్మనార్యుని ముద్దు పలుకు

అల్పము నెరిగిన కవుల శబ్దము నెన్నుకొనుటలో నతమ యసాధారణ ప్రతిభను ఖటిటింతురు 'సలయి.వ' మొదలగు యమరముల పదబంధములలో పొసగి రచించిన పద్య పేరహృదయము నూగింపదు ఇది యొక మనోజ్ఞ అల్పము మృదులములు మధురములు నగు వ్యంగ్య భావముల ప్రకటించుటలో తిమ్మనార్యులు కనిష్టికాధిష్ఠితులు పీఠికయందు కృష్ణరాయల నాశ్రయించుచు-

మ॥ పొలతుల్ కొగిట గ్రుచ్చియెత్తి
త్రిలాల్యయించు నవ్వేళ నొ-
దల గంగధన నిరదదానకని మౌర్ధం
బొప్ప వేరొక్కి, తొ
య్యలి యమ్మదినంచు 'పార్వతి
యనూయావాప్త కిన్నువ్వు త్రి
న్వేలపూదాలపు కృష్ణ రాయనకి
సంధించున్ మహాశ్చర్యములి

నాడు ఈ బాలు పోయువేళలోపార్వతి శివుని యొడిగల గంగలోదన నీడ చూచి తననాడుదితర పదూటినింతకు పూర్వమే పరిగ్రహించెనని యసూయావిలయైనది పార్వతి యసూయిల త్యాదేవి నవత్సకాంతసూయా విలస చిత్తమును ప్రకటించి "కావ్యవినువును వ్యంగ్యంగా నిర్దేశించినాడు. ముద్దొయినభావనయిది స్త్రీల మనస్తత్వమును సున్నితముగా చమత్కారముగా ప్రకటించి మృదు హాస్యమును ప్రసాదించెను పారిజాతాపహరణ' కావ్య స్త్రీ మనస తత్వ వివరణ మని చెప్పుటచితము. అడుగడుగున తిమ్మనయే తద్భావమును ప్రకటించినాడు శ్రీకృష్ణుని ఊడదలెనను తమకమున పురోగన లిల్లడిరి

మ॥ వేడుక నీకెకాని మగ వేరొక
యింతినైన లేదె త్రో
పాడెదవేలనమ్మ నరమొక్కపుడుమానక
పొయితివుచెన్
పొడవుగాన నిన్నె కనగలో యతం
డెవరి జూడదచునో
నాడెనపత్నినొక్కతె మురారి గనుం
గొనువేం "నీకునదే"

కవి భావనలు - వర్ణనలు ముద్దుగొలిపి గదా! యందులకొకయుదాహరణ నిచ్చెదను కావేరీ తోయమెరంగనున్నారని చెప్పుట కవి యాశయము అవుడిల్లనును:

త్రిరంగేశ్వరనాథి వంకజరజస్త్రీకంబె
బోశేంద్ర తన్వీకుచకుంకుమము నెట్టనె
నది నహ్యాటశ్యత్తటి నీరంధ్రీకృత
గైరిక దవమును నెర్రనైనది వీనికంటెను
మించునట్లు కృష్ణరాయలు శతురక్తమున
నెర్రగావించెనట గిలిగింతలువెటు వరన
మిది

పరిదేవన మందును దిమ్మన ముద్దు తనమునే గ్రుమ్మరించెను సాహితీ పిదని నాకొక కవిరాజు తమకావ్యనాయికల నాకొక్క తీరు గా నెడ్పించినారు. అతీరులాయా కవుల పనను-అరులనేగాక కవనవిధానమును బయలు పెట్టును. గిరికను శేషభావకవనుండగు- భటుమారి "కిన్నర సధూరాజ్యతరాంలోకాంభోజి మేళవిపంచికాగవనుధారవంబుతోరంబుగా బాపుడమని యేడిపించెను తిమ్మన తన కృష్ణుని నత్తంను' సంకజ శ్రీనుడైన చేలచెరంగిడగజేసి 'బాలవల్లవ గ్రాసకషాయకందికలతంత పధూకలకాకలీ' రవమున ముద్దుముద్దగా నేడిపించెను. ఈవిధమందును తిమ్మన ప్రసన్నగుణమగపదు పరేయున్నది

తిమ్మన ముద్దుపలుకులనునవి వివిధ వైచిత్రులు 'పారిజాతపహరణ కావ్యమున దర్శనమిచ్చును

అలరుంబోడుల లోపల
నలరుం బోడిమలు నీకు నగ్గలమగు
చున్
దలపూవాడక యుండుము
తలపూవు ధరించివిరకధనావళిసా
మీ"యదిగానర చమత్కృతి రూప
మున దర్శనమిచ్చును పరాకపో
సరనలినరవిసర మువారా
హాగ్రోద్గుర పాంస సనదారవదీ
కరణంబిణ" విధముగా పదముల
పొదికి రూపమున బయలువెరయును
మరొక్కచో

మదిదంభోరహ నే తలంబరదునీ
మధ్యంబునన్నిల్వని
ష్ఠరతత్రినయోదరాహత జలసో
మంబు నిల్వంకలం
దెరలనాభివయంబులోగాని యెదా
సింకాల" గాంభీర్యశి
లురు సంక్షోభము నొందువారినెవ
టన్ లోగొంచు వర్తింపరే

యను విధముగా సరనవచోవైదగ్ధ్యమున సాధ్యకరించును

అంబోరుహనే తలంబరదుని మధ్యన నున్నారు వారు అలకిమాదిరి వారినిష్ఠుర పీనపయోధరములు దాకిదులకాకీరు సంతుబితంబయ్యెను. అ నేటిని వాలి నాభిచయములోగొన్నది. దీని నిచరణముతో పొందిక పరచుచున్నాడు. గాంభీర్యవంతలకు కలిగిన వారినిలోగొనుట సహజము. నాభికి గాంభీర్యమున్నదట అనగా లోతుండినము ఈ యొక్కటి చెప్పుటకింత యనరిపై ది.

కదా నిర్మాణ దృష్టిలోకూడ తిమ్మన "నిసర్గచాతుర్యము" ముద్దొయి కనుపించును కథానిర్మాణ దృష్టిలో తిమ్మన దండెత్తిసిన చేయి ఏకదీపయము పారిజాతాపహరణ మందలి ప్రథమాశ్వాసము కడు ప్రశస్తమైనది ఇది కథాకథనశిల్ప విధానము

ప్రభానురమగు నాటకియత యిందు ప్రకాశించుచున్నది నాటకియదృష్టిలో పథమాశ్వాసము ప్రథమాంకము తదుత్తరములుగా మూడు రంగములు పద మగును నారదాగమనము: పారిజాతము కృష్ణుడు రుక్మిణీకిచ్చుట మొదటిరంగము సత్యాకోపనదనము - ద్వితీయ రంగము తృతీయ రంగము సాంత్వనము తత్పాతి యాశ్వాసముల నొక్కొక్క యంకముగా భజింపబడినను

జాతీయముల-నలంకృతుల్పవి నపు యోచితములై యీ మద్దుపలుకుల కొక వింత జిగి-తగి నొదవజేయుచున్నవి

1 పులుగడిగిన పుటతో ముచ్చ తంపూ లడక పి కెట్టుచెటు 4 ధనధాన్యములు కి పదివేవుడు గ తామరతంపర 7 నీలువు నీలుగమూడుట యిత్యాదులు

లీలార్థంమై చేయు పుష్పావచయమును కవి "పదువవు విరికోత పనను, రుక్మిణి "ఇందిరా ప్రతినిధి" యటకలచో శనుడను సంస్కృత పదబంధమునకు చిన్నాలయోగిరపద సియనుశబ్దాచ్చకము గమర్చనాము

రమ్యములైన నన్నివేశములనుఊహి నప్పుడుటక్కొక్కనిహృదయమొక్కొక్క విధముగ భాసించును భావించు

"శిలపైనిల్చి నెలయేటి నీళనిం గొను పినుంగు తమ్మిపూవు దివ్యమైనాటతెన ద్రావుటివలె నగువించినదట-రావణు నకు వాని హృదయమపుడు శృంగార రసావిలము కృష్ణునకు 'మలయమీర చుంత పాండర పలశలన చెట్లమొదళ్ళు తిగల, అవహ్యాతివత్రలగ గోపికలవలె నగువించెనట

"మలయ సమీరణచ్యుత సమంచిత
పాండువలాశ పాం
డుసనుసోగ తిగలు యదు ప్రభు
నిందలవించె బాలబా
పల హృత తీరవస్త్రలయి పంకరుహార
మధ్యసీమలన్
నిలిచిన ముగ్ధ గోప రమణీరమణీయ
విలాస రేఖలన్"

మలయ సమీరమువీచినది. పాండులో తీగలున్నవి తిగలంత పాండువలాశము లున్నవి. అవి పాండు చుట్టురాలిపోయినవి సోగతిగలు సొగసుగ విల్చినవి

పంకరహాకరమున గోపికలున్నారు.

(మిగతా 6వ పేజీలో)

మీరు సైకిలుత్రొక్కి పనికి పోయి వచ్చేందుకు
మీరు 100 గ్రాముల గ్లూకోస్ కోల్పోతారు!

మీరు కోల్పోయే శక్తిని గ్లూకోస్-డి భర్తీ చేస్తుంది

పని సమయాల్లోనే గాక ఇతర వేళల కూడా మీరు చాలా శ్రమించ వలసి ఉంటుంది. ఈ అదనపు శ్రమ కోసం అదనపు శక్తి కావాలి.

గ్లూకోస్-డి మీకు అదనపు శక్తి నిస్తుంది. ఇది పీల్చవచ్చు, రుచి కలదు.

మీరు అలసట చెందినప్పుడు కాఫీలోగాని లేక యథాతథంగా రెండు చెంచాల గ్లూకోస్-డి తీసుకోండి. వెంటనే నూతన శక్తి పొందగలరు.

గ్లూకోస్-డి®
తక్షణ శక్తి కోసం

4CP/GLUC24-tel

క్రొత్త ఫిల్టర్ల కమ్మని రుచి
నానందిస్తున్నారా?

ఫిల్టరు సిగరెట్లలో కనివిని ఎరుగని కమ్మని రుచి వజీర్ ఫిల్టర్స్‌లో కనిపిస్తుంది. ప్రత్యేకముగా పైరు చేయబడి, నైపుణ్యముతో ఏర్చి కూర్చబడిన విశిష్టమైన పొగాకుల కమ్మదనం మీకవి లభింపజేస్తాయి. ధారాళముగా పొగ వస్తుంది. ధూమపానము వలన మీకు సంతృప్తి చేకూరుతుంది.

ఫిల్టరు సిగరెట్ల అభిమానులలో చేరండి
వజీర్ ఫిల్టర్స్
ఫిల్టరు సిగరెట్లలో కనివిని ఎరుగని కమ్మనిరుచి

MSC/VF-2 TEL

రాష్ట్ర సమస్యలు

(8వ పేజీ తరువాయి)

కోంది అంతేకాకుండా ఇటీవలనాడులో నెల్లి తిరువళ్ళూరుల్లోని కేంద్ర విద్యుత్ కిస్టేషన్‌నుంచి ఏపనరాష్ట్రానికివిద్యుత్ కి సరఫరా చేయాలని కూడా కేంద్రాన్ని కోరడం జరిగింది

